ప్రజలపై పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ఉండాలి

చిట్యాల, ఏప్రిల్ 24 : పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, ఎమ్మెల్సీ, మండలిలో డిప్యూటీ చైర్మన్, ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు బండా ప్రకాశ్ అన్నారు. గురువారం వారు నవాబుపేట గ్రామంలో పెద్దమ్మతల్లి నూతన ఆలయ నిర్మాణ విగ్రహ ప్రతిష్టాపనకు వేర్వేరుగా హాజరయ్యారు. నిర్వాహకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్, మాజీ జడ్పీటీసీ గొర్రె సాగర్, బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేశ్, గ్రామ అధ్యక్షుడు సాదరాజు, గ్రామ మత్స్యశాఖ ప్రెసిడెంట్ సాద రాజేశ్, నాయకులు ఏలేటి రాజు పాల్గొన్నారు.



విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర

ప్రైవేట్ దవాఖానలు నిబంధనలు పాటించాలి

ములుగు డీఎంహెచ్‌వో గోపాల్‌రావు

ములుగురూరల్, ఏప్రిల్ 24 : జిల్లాలోని ప్రైవేట్ హాస్పిటల్స్ యాజమాన్యాలు నిబంధనలు పాటించాలని, లేకపోతే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని డీఎంహెచ్‌వో గోపాల్‌రావు హెచ్చరించారు. గురువారం ఆయన ములుగులోని తన కార్యాలయంలో ప్రైవేట్ దవాఖానల యాజమాన్యాలతో సమావేశం నిర్వహించారు. ధరల పట్టికలను, సేవలందించే డాక్టర్ల పేర్లను డిస్ప్లే చేయాలన్నారు. బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్, ఫైర్ సర్టిఫికేట్లు ఉండాలన్నారు. లేకపోతే ఎస్టాబ్లిష్మెంట్ యాక్టు 2010 ప్రకారం రూ.10 వేల నుండి రూ.5లక్షల వరకు జరిమానా విధించనున్నట్లు తెలిపారు. లింగ నిర్ధారణ చేయడం నేరమని, చేసినట్లు నిర్ధారణ అయితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రతీ నెల ప్రైవేట్ నర్సింగ్ హోమ్స్‌లో చేసిన వైద్య సేవలు, హెల్త్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ ఇస్టమ్‌లో 5వ తేదీ లోగా నమోదు చేయాన్నారు. సమావేశంలో ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ రణధీర్, డెమో సంపత్, సిబ్బంది పూర్ణసంపత్‌రావు, సురేశ్‌బాబు, నిఖిల్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో గోపాల్‌రావు

ములుగు సీఐగా సురేశ్ బాధ్యతల స్వీకరణ

ములుగురూరల్, ఏప్రిల్ 24 : ములుగు సీఐగా బదిలీపై వచ్చిన డీ సురేశ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సీఐని కలిసిన వారిలో చాంద్‌పాషా, భరత్‌కుమార్, భిక్షపతి, రాములు, అనిల్‌కుమార్, అశోక్, కొమురయ్య, చారీ, లక్కీ, రాజు, మహిపాల్‌రెడ్డి, రాకేశ్, మను ఉన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు క్రీడాకారులు ఎంపిక

ఏటూరునాగారం, ఏప్రిల్ 24 : హనుమకొండ జేఎన్ఎస్‌లో జరిగిన జిల్లా స్థాయి మహిళల హ్యాండ్ బాల్ పోటీల్లో మండల కేంద్రానికి చెందిన ఇద్దరు క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు కోచ్ పర్వతాల కుమారస్వామి తెలిపారు. జే రాధిక, పీ సాయి కీర్తన అత్యుత్తమ ప్రతిభ కనబర్చి ఈనెల 29,30 తేదీల్లో ఆదిలాబాద్ జిల్లా మందమర్రిలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు చెప్పారు. సీనియర్ మహిళల రాష్ట్ర స్థాయి పోటీలో ఉమ్మడి వరంగల్ జిల్లా టీం తరపున వీరు పాల్గొననున్నట్లు తెలిపారు. మండల కేంద్రానికి చెందిన వాకర్స్ అసోసియేషన్ సభ్యులు వారిని ప్రశంసించారు.

ఎంపికైన క్రీడాకారులు

అంగన్‌వాడీలకు సెలవులు ఇవ్వాలని వినతి

ములుగురూరల్, ఏప్రిల్ 24 : అంగన్‌వాడీ సెంటర్లకు మేలో సెలవులు ఇవ్వాలని సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వా టీచర్లు గురువారం అదనపు కలెక్టర్ మహేందర్‌జీ, డీడబ్ల్యూవో శిరీషకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాజేందర్ మాట్లాడుతూ ఎండలు మండుతున్న క్రమంలో చిన్న పిల్లలు అంగన్‌వాడీలకు రాలేని పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వం సెలవులు ప్రకటిస్తూ సర్కులర్ జారీ చేయాలని కోరారు. అంగన్‌వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి సమ్మయ్య, అంగన్‌వాడీలు భాగ్యలక్ష్మి, సరిత, జమునారాణి, లక్ష్మి, నర్సమ్మ, విజయలక్ష్మి, ఈశ్వరి, రుక్మిణి, సత్యనారాయణమ్మ, హంసరేఖ, సుశాంతల ఉన్నారు.

ఎస్టీ వర్గీకరణకు కమిషన్‌ను నియమించాలి

ములుగురూరల్, ఏప్రిల్ 24 : ఎస్టీ వర్గీకరణ కమిషన్‌ను నియమించాలని డిమాండ్ చేస్తూ ఏటూరునాగారంలో నేడు నిర్వహించే రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ జాతీయ నేత నెమలి నర్సయ్య మాదిగ, తుడుందెబ్బ ములుగు జిల్లా అధ్యక్షుడు వట్టం జనార్దన్, నాయకపోడు దెబ్బ ఉత్తర తెలంగాణ జిల్లాల ఇన్‌చార్జి సమ్మయ్య పిలుపునిచ్చారు. గురువారం రాయినిగూడెం గ్రామంలో సమావేశ వాల్‌పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. తుడుందెబ్బ వ్యవస్థాపక అధ్యక్షుడు దబ్బకట్ల నర్సింహారావు ఆశయ సాధనలో షెడ్యూల్ తెగల్లో ఏబీసీడీ వర్గీకరణ జరగాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్టీల్లో చిన్న తెగల అభివృద్ధికి వర్గీకరణ కమిషన్‌ను నియమించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తవిటి నారాయణ, స్వామి, జగ్గరావు, వజ్జ రాజు, సంపత్, రమేశ్, సాంబయ్య, గణేశ్, నరేశ్, వినిత్, లక్ష్మి, రజిత పాల్గొన్నారు.

పాముకాటుకు గురైన వ్యక్తికి చికిత్స

వాజేడు, ఏప్రిల్ 24 : మండలంలోని జంగాలపల్లి గ్రామానికి చెందిన పొశెట్టి రాంబాబు యాసంగి వరికోత కూలీ పనికి గురువారం వెళ్లగా అక్కడ వరి కోస్తుండగా రక్తపింజర పాము కాటువేసింది. గమనించిన వెంటనే చికిత్స కోసం వాజేడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికు తరలించగా వైద్యాధికారి అల్లి మధుకర్ చికిత్స అందించి మెరుగైన వైద్యంకోసం ఏటూర్‌నాగారం వైద్యాశాలకు తరలించాలని సూచించగా 108 వాహనంలో తరలించి అక్కడ చికిత్స అందిస్తున్నారు.

ఇచ్చిన హామీని అమలు చేయాలి

మొగుళ్లపల్లి, ఏప్రిల్ 24 : ప్రభుత్వంలోకి వచ్చాక జీవో నంబర్ 317 రద్దు చేస్తామని ఎన్నికల ముందు ఉద్యోగులకు ఇచ్చిన హామీని ప్రభుత్వం అమలు చేయాలని కోరుతూ చలో హైదరాబాద్ కార్యక్రమం చేపట్టినట్లు జిల్లా వైద్య శాఖ ఉద్యోగుల సంఘం నాయకురాలు రేష్మా అన్నారు. గురువారం పీహెచ్‌సీలో చలో హైదరాబాద్ పోస్టర్ ఆమె ఆవిష్కరించారు. వైద్యాధికారి నాగరాణి, సూపర్‌వైజర్ సునీత, జమున, ల్యాబ్ టెక్నీషియన్ సంపూర్ణ, స్టాఫ్ నర్స్ సరిత పాల్గొన్నారు.

అమిత్‌షా రాజీనామా చేయాలి

మహాముత్తారం, ఏప్రిల్ 24 : ఉగ్ర దాడికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు ఏక కిరణ్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఉగ్రదాడిలో మరణించిన వారికి రూ.కోటి, గాయపడిన పౌరులకు రూ.25 లక్షల నష్టపరిహారం ఇ వ్వాలన్నారు. ఉగ్రవాదాన్ని కట్టడి చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం చెందిందన్నారు. దేశవ్యాప్తంగా పౌరులంతా ఈ ఘటనను ముక్తకంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు.

జీపీ రికార్డులను సక్రమంగా నిర్వహించాలి

మహదేవపూర్, ఏప్రిల్ 24 : జీపీ రికార్డులు సక్రమంగా నిర్వహించాలని ఎంపీవో ప్రసాద్ జీపీ కార్యదర్శి దామోదర్‌రెడ్డిని ఆదేశించారు. గురువారం ఆయన బెగ్లూర్ జీపీని ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. నర్సరీలో పెంచుతున్న మొక్కలు, సెగ్రిగేషన్ షెడ్డు, పారిశుధ్య పనులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. వేసవిలో ప్రజలకు తాగు నీటి ఎద్దడి లేకుండా చూడాలని ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవన్నారు.

గ్రామాల్లో జాతీయ పంచాయతీ దినోత్సవం

మహదేవపూర్ (కాళేశ్వరం),ఏప్రిల్ 24 : మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా జీపీల్లో గురువారం జాతీయ పంచాయతీ దినోత్సవ కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ సభ ఏర్పాటు చేసి పంచాయతీ సేవలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెదగాలని, ఆరుబయట చెత్తా చెదారం వేయొద్దనారు. నీటిని పొదుపుగా వాడాలని, ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీవో ప్రసాద్, జీపీ కార్యదర్శులు కుమార్, రమేశ్, సతీశ్, సృజన్, సమ్మయ్య, మంజూర్ పాల్గొన్నారు.

ఏటూరునాగారం : రజతోత్సవ సభ పోస్టర్ ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

కృష్ణకాలనీ : కార్మికులను ఆహ్వానిస్తున్న బీఆర్ఎస్ నేత సిరికొండ ప్రశాంత్

రజతోత్సవ సభకు భారీగా తరలిరావాలి

- బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ నాగజ్యోతి
- పలు మండలాల్లో సభ వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

తాడ్వాయి/ ఏటూరునాగారం/ కృష్ణకాలనీ/ మహదేవపూర్/ పలిమెల, ఏప్రిల్ 24 : ఎల్కతుర్తిలో నిర్వహించే బీఆర్ఎస్ 25వ రజతోత్సవ బహిరంగ సభకు పార్టీ శ్రేణులు భారీగా తరలిరావాలని నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి పిలుపునిచ్చారు. మండలకేంద్రంలోని ఆర్టీసీ గ్రౌండ్‌లో గురువారం పార్టీ మండల అధ్యక్షుడు మల్లయ్య అధ్యక్షతన చలో వరంగల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి నాగజ్యోతి హాజరై మాట్లాడారు. ప్రతి గ్రామంలో గులాబీ జెండాను ఎగురవేసి రజతోత్సవ బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలి రావాలన్నారు. నాయకులు దిడ్డి మోహన్‌రావు, పత్తి గోపాల్‌రెడ్డి, రాజేందర్, శేషగిరి, నర్సయ్య, శివయ్య, సురేశ్, మహేశ్, రఫిక్, శోభన్, కృష్ణ, వెంకటేశ్, నవీన్, సాయి ఉన్నారు. ఏటూరునాగారం మండలకేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద వాల్ పోస్టర్‌ను బీఆర్ఎస్ నాయకులు ఆవిష్కరించారు. ప్రతీ గ్రామంలో వాల్‌పోస్టర్లు అంటించే కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గడదాసు సునీల్ కుమార్, పీఏసీఎస్ చైర్మన్ కూనూరు అశోక్, నాయకులు తుమ్మ మల్లారెడ్డి, తాడూరి రఘు, అంతటి విజయ, నాగరాజు, దన్నపునేని కిరణ్, జాడి భోజారావు, బాస పుల్లయ్య, గండపెల్లి నర్సయ్య, కాళ్ల రామకృష్ణ, ఈసం స్వరూప, బండి లక్ష్మి, దొడ్డ కృష్ణ, మందపల్లి చంద్రం, దడిగల లక్ష్మణ్, లొటపెట్టల రాజేశ్, ఎంపెల్లి రాజు, దేపాక శ్రీరాం, మెరుగు వెంకటేశ్వర్లు, బోడ శంకర్, పాలకుర్తి విజయ్, బాస శరత్, వావిలాల పోషయ్య పాల్గొన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కేటీకే -5 ఇంక్లైన్‌లో పార్టీ రాష్ట్ర యువజన నాయకుడు సిరికొండ ప్రశాంత్ కార్మికులను కలిసి రజతోత్సవ సభకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ ప్రజలు మహా నాయకుడు కేసీఆర్ పాలన కోరుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు తాళ్లపెల్లి శశికాంత్‌గౌడ్, సుంకరి గోవర్ధన్, బండారి రవి, ఏగుర్ల శ్రీను, తిప్పని రంజిత్‌గౌడ్, పవన్, అనిల్, పూర్ణ యాదవ్, ఈర్ల రాజు పాల్గొన్నారు. మహదేవపూర్ మండలకేంద్రంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి మంథని నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కేదారి గీత రజతోత్సవ సభ వాల్ పోస్టర్ ఆవిష్కరించి గోడలకు అంటించే కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, టౌన్ అధ్యక్షుడు కూర తోట రాకేశ్, మహిళా అధ్యక్షురాలు ఓడేటి స్వప్న, కాళేశ్వరముక్తీశ్వర ఆలయ మాజీ చైర్మన్ పోత వెంకట స్వామి, బీఆర్ఎస్ నాయకులు మెరుగు శేఖర్, కూర తోట శ్రీహరి, ప్రకాశ్, వెన్నంపల్లి మహేశ్, తడకల రమేశ్, సమ్మయ్య, పోలంపల్లి శ్రీనివాస్, మెరుగు లక్ష్మణ్, రమేశ్, ఇస్తియాక్, మనోజ్ పాల్గొన్నారు. పలిమెల మండలం పంకెన గ్రామంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి స్థానిక నాయకులతో కలిసి గురువారం రజతోత్సవ సభ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. సభకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు, కేసీఆర్ అభిమానులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు లంగారి రవీందర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పాగె సడవలి, మార్కెట్ మాజీ డైరెక్టర్ బొచ్చు తిరుపతి, పంకెన గ్రామ అధ్యక్షుడు మోతె కిష్టయ్య, సీనియర్ నాయకులు పాగె రాజయ్య, కిష్టయ్య, మోహన్, సురేశ్, శంకరయ్య, సడవలి, సమ్మయ్య, జనగామ రామ్మూర్తి, ఎర్ని ఊషయ్య, కాల్వపల్లి మధునయ్య, యూత్ నాయకులు పాగె సంతోష్, ఎర్ని సుధాకర్, మోతె ప్రశాంత్, బొచ్చు తిరుపతి, భాస్కర్, తరుణ్ పాల్గొన్నారు.

తాడ్వాయి : చలో వరంగల్ సభ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి నాగజ్యోతి

మహదేవపూర్ : వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కేదారి గీత

పలిమెల : వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కొనుగోళ్లలో అవకతవకలకు పాల్పడొద్దు

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

కృష్ణకాలనీ, ఏప్రిల్ 24 : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు నిర్వాహకులను ఆదేశించారు. గురువారం భూపాలపల్లి మండలంలోని నాగారం, ఆజంనగర్, నందిగామ, దీక్షకుంట, పంబాపూర్, గొల్లబుద్దారం, న్యూ లంబాడీ తండా, కమలాపూర్ గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దళారులను నమ్మి మోసపోకుండా జాగ్రత్తపడాలని రైతులకు సూచించారు. వివిధ గ్రామాల్లో గన్నీ సంచుల కొరత ఉందని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, సాయంత్రం కల్లా సమస్యను పరిష్కరించాలని సివిల్ సప్లయ్ డీఎంను ఆదేశించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్‌కుమార్ యాదవ్, వైస్ చైర్మన్ శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే జిల్లాకేంద్రంలో ఈనెల 27న నిర్వహించే మెగా జాబ్ మేళాకు వచ్చే యువతకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే జీఎస్ఆర్ రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, పరిశ్రమలు, వైద్య, విద్య, ఆర్డీవో, సింగరేణి, జెన్కో అధికారులను ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, సింగరేణి జీఎం రాజేశ్వర్‌రెడ్డి, జెన్కో సీఈ శ్రీప్రకాశ్, డీపీవో నారాయణరావు, డీఆర్డీవో నరేశ్, డీఎంహెచ్‌వో మధుసూదన్, పరిశ్రమల జీఎం సిద్దార్థ, క్రీడల అధికారి రఘు, ఆర్డీవో సంధాని, డీఈవో రాజేందర్ పాల్గొన్నారు.

భూ సమస్యలు పరిష్కారానికే కొత్త చట్టం

మొగుళ్లపల్లి/ టేకుమట్ల : భూ సమస్యల పరిష్కరించడానికి భూ భారతి నూతన చట్టం తీసుకొచ్చినట్లు ఎమ్మెల్యే జీఎస్ఆర్, కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు. గురువారం మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని రైతు వేదిక, టేకుమట్లలో నిర్వహించిన భూ భారతి అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడారు. రైతులకు వచ్చే సందేహాలు, వారి సలహాలను చట్టంలో పొందపర్చనున్నట్లు తెలిపారు. గ్రామ రెవెన్యూ అధికారులను తీసుకుని రైతులకు భూమి హక్కులు సత్వరమే కల్పించనున్నట్లు తెలిపారు. మే లో జిల్లాలో ఒక మండలాన్ని ఫైలెట్ ప్రాజెక్టగా తీసుకుని రైతులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తామని, జూన్ 2 నుంచి చట్టం అమల్లోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రవి, తహసీల్దార్లు సునీత, విజయలక్ష్మి, ఎంపీడీవో అనిత, టేకుమట్ల మండల స్పెషలాఫీసర్ శైలజ , మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీదేవి, వైస్ చైర్మన్ రఫీ, పీఏసీఎస్ చైర్మన్ సంపెల్లి నర్సింగరావు పాల్గొన్నారు.

నందిగామలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జీఎస్ఆర్

గణపురం కోటగుళ్ల అభివృద్ధికి కృషి

గణపురం, ఏప్రిల్ 24 : త్వరలో కోటగుళ్లను 43 సెక్షన్‌లోకి మార్చి మరింత అభివృద్ధి చేస్తామని దేవాదాయ శాఖ డివిజనల్ ఇన్‌స్పెక్టర్ నందనం కవిత అన్నారు. గురువారం ఆమె సిబ్బందితో కలిసి కోట గుళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహణ విషయమై కోటగుళ్ల పరిరక్షణ కమిటీని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ రాబోయే రోజుల్లో 43 సెక్షన్ కింద ఆలయం పేరున రిజిస్ట్రేషన్ చేయనున్నట్లు చెపారు. తద్వారా ప్రభుత్వం ద్వారా ఆలయం మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో డీడీఎన్ అర్చక సంఘం రాష్ట్ర క్రమశిక్షణ సంఘం కార్యదర్శి కర్నె సాంబయ్య, డీడీఎన్ అర్చక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మహదేవ్, జిల్లా కోశాధికారి సాంబశివుడు, అర్చకులు గురుమూర్తి, చంద్రశేఖర్, రాజు పాల్గొన్నారు.

వివరాలు తెలుసుకుంటున్న కవిత

సివిల్స్ ర్యాంకర్‌కు సన్మానం

కృష్ణకాలనీ, ఏప్రిల్ 24 : ఇటీవల వెలువడిన సివిల్స్ ఫలితాల్లో 855వ ర్యాంకు సాధించిన సింగరేణి కార్మికుడు బానోత్ హేమానాయక్ కుమారుడు బానోత్ జితేంద్ర నాయక్‌ను సింగరేణి భూపాలపల్లి జీఎం రాజేశ్వర్‌రెడ్డి తన కార్యాలయంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను కూడా సాధారణ రైతు కుటుంబం నుంచే వచ్చానని, జితేంద్ర నాయక్ తండ్రి హేమా నాయక్ కూడా రైతు కుటుంబం నుంచే వచ్చి ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. సింగరేణి సీఎండీ బలరాం నాయక్ కూడా ఎంతో కష్టపడి ఐఆర్ఎస్ సాధించి సింగరేణిలో ఇప్పుడు అత్యున్నత స్థానంలో ఉన్నారని, అవకాశం వస్తే సింగరేణికి డైరెక్టర్‌గా వచ్చి సేవ చేయాలని కోరుకుంటున్నానన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎస్‌వో టు జీఎం పోషమల్లు, ఏరియా అధికార ప్రతినిధి మారుతి, కేటీకే- 1గ్రూప్ ఏజెంట్ వెంకటరమణ, ఏజీఎం ఐఈడీ జ్యోతి, ఇన్‌చార్జి ఏరియా ఇంజినీర్ అరుణ్ ప్రసాద్, ఏరియా వర్క్ షాప్ అధికారులు, జీఎం ఆఫీస్ స్టాఫ్ పాల్గొన్నారు.

జితేంద్రనాయక్‌ను సన్మానిస్తున్న జీఎం రాజేశ్వర్‌రెడ్డి

పుష్కరాల పనుల్లో ఎలాంటి జాప్యం వద్దు

భూపాలపల్లి కలెక్టర్ రాహుల్‌శర్మ

కృష్ణకాలనీ, ఏప్రిల్ 24 : సరస్వతీ పుష్కరాల పనుల్లో ఎలాంటి జాప్యం జరుగొద్దని కలెక్టర్ రాహుల్‌శర్మ ప్రత్యేక అధికారులను ఆదేశించారు. గురువారం పుష్కరాల పనుల ప్రత్యేక పర్యవేక్షణపై అధికారులు, తహసీల్దార్, ఎంపీడీవోలతో ఆయన టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పుష్కర పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని పర్యవేక్షణ చేయలేక పోతే జిల్లా విడిచి వెళ్లాలని, జాప్యం జరిగితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి రోజు పనుల పర్యవేక్షణకు ఒక్కో జిల్లా అధికారిని పర్యవేక్షణ అధికారులుగా నియమించామన్నారు. పనులు పర్యవేక్షణ చేసి నిర్దేశిత సమయంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఇందుకు అవగాహన ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు.



టెలీ కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్‌శర్మ

గీత కార్మికుడికి గాయాలు

మొగుళ్లపల్లి, ఏప్రిల్ 24 : మండలంలోని మేదరమెట్ల గ్రామానికి చెందిన పైడిమల్ల ఐలయ్య బుధవారం సాయంత్రం తాటిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కాలు జారి చెట్టు పైనుంచి కింద పడ్డాడు. ప్రమాదంలో అతడి కాలు విరగడంతో పాటు గాయాలు కాగా పరకాలలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.

కాలువ నిర్మాణ సర్వే పనుల అడ్డగింత

కాటారం, ఏప్రిల్ 24 : చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగంగా గుమ్మళ్లపల్లి గ్రామంలో కాలువ నిర్మాణ పనుల కోసం చేపడుతున్న భూ సర్వేను స్థానిక రైతులు గురువారం అడ్డుకున్నారు. నీటిపారుదల శాఖ ఏఈఈ వెంకన్న, సర్వేయర్లతో కాలువ పనులు చేపట్టే భూముల్లో సర్వే చేపడుతుండగా రైతులు అడ్డు చెప్పారు. తమవి విలువైన భూములని, కాలువల నిర్మాణంతో భూమి సాగు చేసుకునేందుకు ఇబ్బందులు ఏర్పడుతామని ఆందోళన వ్యక్తం చేశారు. కాలువ నిర్మాణానికి సర్వే నిలిపివేయాలని స్పష్టం చేశారు. అనంతరం కాటారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సర్వే ఆపాలని వినతిపత్రం అందించారు. రైతులు కంకణాల రాజిరెడ్డి, కంకణాల మల్లయ్య, పోటు ప్రభాకర్, రాజిరెడ్డి, రాజేంద్రప్రసాద్, భాస్కర్‌రెడ్డి, పోచిరెడ్డి, లచ్చిరెడ్డి, రవీందర్ పాల్గొన్నారు.

సర్వే పనులను అడ్డుకుంటున్న రైతులు

వడదెబ్బతో వ్యక్తి మృతి

మహదేవపూర్, ఏప్రిల్ 24 : మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన చింతకుంట్ల రమేశ్ (30) వడదెబ్బకు గురై మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రమేశ్ గురువారం కూలి పని వెళ్లి వడదెబ్బకు గురవడంతో సొమ్మసిల్లి పడిపోయాడు. గమనించిన స్థానికులు భూపాలపల్లికి తీసుకెళ్తున్న క్రమంలో మార్యమధ్యంలో మృతి చెందాడు. ఇదిలా ఉండగా మహదేవపూర్ ప్రభుత్వ దవాఖాన నుంచి భూపాలపల్లి వంద పడకల ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు 108కు కాల్ చేసినా సిబ్బంది, వాహనం అందుబాటులో లేదంటూ ఆలస్యం చేయడంతో పరిస్థితి విషమించిందని, ప్రైవేటు వాహనంలో వెళ్లడంతో సకాలంలో వైద్యం అందక రమేశ్ మృతి చెందాడని మృతుడి బంధువులు ఆరోపిస్తున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

ప్రారంభం కాని ధాన్యం కొనుగోలు కేంద్రాలు

కాటారం, ఏప్రిల్ 24 : వడ్ల కుప్పలు పోసి ఆరబెటినా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడంతో అన్నదాతలు పడిగాపులు కాస్తున్నారు. మండలంలోని ధన్వాడ, రేగులగూడెం, శంకరంపల్లి, గంగారం, జాదరావుపేట తదితర జీపీల పరిధిలో కోతలు ప్రారంభమై మూడు వారాలు దాటాయని, కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేదెన్నడని రైతులలు ప్రశ్నిస్తున్నారు. అకాలవర్షాలు కురిస్తే తమ శ్రమ నీళ్ల పాలవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధాన్యాన్ని రాత్రీ పగలు తేడా లేకుండా కాపాడటం ఇబ్బందిగా ఉంటుందని, దళారులకు అమ్మితే మద్దతు ధర రాకపోవడం లాంటి సమస్యలు ఉత్పన్నమవుతాయని అంటున్నారు.

ఉగ్రదాడి పిరికి పంథ చర్య

గణపురం, ఏప్రిల్ 24 : యాత్రికులపై జరిగిన ఉగ్రవాద దాడిని తెలంగాణ సామాజిక రచయితల సంఘం తీవ్రంగా ఖండిస్తుందని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామిడి సతీశ్‌రెడ్డి, జిల్లా అధ్య క్షుడు మాసు రమేశ్, ప్రధాన కార్యదర్శి వెంగళ రణధీర్ అన్నారు. భారతీయులు శాంతి, ఐక్యత, భద్రతకు ప్రాధాన్యత ఇస్తారన్నారు. భద్రతా దళాలు, సైనిక బలగాలు కాశ్మీర్‌లో గట్టి నిఘా పెట్టి, ఈ దాడిక